# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

మంగళవారం 3 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 3, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES







నూకపెల్లిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు





# రామన్న వస్తున్నాడు

## నేడు జగిత్యాలకు మంత్రి కేటీఆర్

- జగిత్యాల, ధర్మపురిలో అమాత్యుడి పర్యటన
- ₹573 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు
- జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, సమీకృత మార్కెట్ ప్రారంభోత్సవం

..మధ్యపేజీలో

- ధర్మపురిలో మాతా శిశు సంరక్షణ కేంద్రం..
- ₹240 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనుల పైలాన్ ఆవిష్కరణ
- గృహలక్ష్మి లబ్ధిదారులకు జంబో ప్రొసీడింగ్ కాపీ అందజేత
- వేదిక నుంచే వెల్గటూర్ అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన
- జగిత్యాల, ధర్మపురి బహిరంగ సభలకు హాజరు
- సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం

ప్రగతి ప్రదాత, యువసారథి రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ మంగళవారం జగిత్యాల జిల్లాకు రానున్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్‌తో కలిసి పర్యటించనున్నారు. మొదట జగిత్యాలలో ₹325 కోట్ల పనులకు, ధర్మపురిలో ₹248 కోట్లతో పూర్తి చేసిన పనులకు ప్రారంభోత్సవం చేయనున్నారు. జగిత్యాలలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, నూకపల్లి వద్ద కేసీఆర్ కాలనీలో డబుల్ బెడ్రూం ఇండ్లకు గృహప్రవేశాలు, సమీకృత మార్కెట్‌ను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత జగిత్యాల మినీస్టేడియంలో నిర్వహించే బహిరంగసభలో పాల్గొంటారు. అనంతరం ధర్మపురిలో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, ₹247.86 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాల పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత జూనియర్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాలొంటారు. అక్కడే గృహలక్ష్మి లబ్ధిదారులకు జంబో ప్రొసీడింగ్ కాపీని అందజేస్తారు. వేదిక నుంచే వెల్గటూర్ మండలంలో నూతనంగా నిర్మించే అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన చేయనున్నారు.

*- జగిత్యాల, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)/ ధర్మపురి*

# సర్కారు సంకల్పం..

నూకపెల్లి కేసీఆర్‌కాలనీ.. నయా పట్టణం

# పేదోడి కలల సౌధం

..మధ్యపేజీలో

- సిద్ధమైన 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- రూ.300 కోట్ల వ్యయంతో నిర్మాణాలు
- సర్వాంగ సుందరంగా ముస్తాబు
- ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్సీ కవిత
- హైదరాబాద్ తర్వాత అతిపెద్ద భవన సముదాయాలు
- నేడే ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

నూకపెల్లి శివారు ప్రాంతం.. గుట్టను ఆనుకున్న ఆ భూములు 2017కు ముందు పడావు పడి ఎందుకూ పనికిరానివిగా ఉండేవి.. కానీ, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర సర్కారు సంకల్పంతో అక్కడ ఒక పట్టణమే రూపుదిద్దుకున్నది. రూ.300ల కోట్లతో సకల సౌకర్యాలు, వసతులతో హైదరాబాద్ తదుపరి రాష్ట్రంలోనే అత్యధికంగా ఒకే చోట 4,520 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించింది. అందులో ఎంపిక చేసిన 3,722 మంది లబ్ధిదారులకు అందజేసే మహత్తర క్షణం వచ్చేసింది. జగిత్యాల కీర్తి కిరీటంలోనే కలికితురాయిగా నిలవబోతున్న నూకపెల్లి కేసీఆర్ డబుల్ బెడ్రూం కాలనీ ఈ నెల 3న మంగళవారం రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీపై ప్రత్యేక కథనం.

*- జగిత్యాల, అక్టోబర్ 2(నమస్తే తెలంగాణ)*



వెల్గటూర్: కోటిలింగాలలో అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేశ్ నేతకాని



జగిత్యాల: బహిరంగ సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

## అభివృద్ధికి చిరునామా ధర్మపురి

- ప్రగతిని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర సర్కారు • మంత్రి కొప్పుల కృషితో మారిన రూపురేఖలు • రూ.1650 కోట్లతో అనేక పనులు • రూ.247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాలు • రూ.141 కోట్లతో మారిన ధర్మపురి స్వరూపం .. 2లో

## జగిత్యాల ప్రగతి

.. IVలో

# జైత్రయాత్ర

- సేద్యంలో కొత్త పుంతలు • పదేండ్లలోనే 200 శాతం పెరిగిన సాగు విస్తీర్ణం • విద్య, వైద్యంలో సమూల మార్పులు
- ₹511 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు • ₹27 కోట్లతో తాత్కాలిక భవనంలో తరగతులు ప్రారంభం • రూ.136 కోట్లతో రోళ్ల వాగు ప్రాజెక్టు పూర్తి
- జగిత్యాల, రాయికల్ బల్దియాల అభివృద్ధికి రూ.100 కోట్లు • సబ్బండవర్గాల్లో సంతోషం



బోర్నపెల్లి వంతెన



ధర్మపురి పట్టణంలోని ముదిరాజ్ కాలనీలో కూడలి సుందరీకరణ



ధర్మపురి లో సుందరీకరించిన చింతామణి చెరువు